క్లుప్తంగా

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు



విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ రాధాకృష్ణ

చోడవరం: హిందీ భాషలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాధాకృష్ణ మాట్లాడుతూ జాతీయ భాష హిందీలో ప్రావిణ్యం చూపితే దేశంలో ఎక్కడైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. విద్యార్థులంతా ఇంగ్లిషు, తెలుగుతోపాటు హిందీపై ఆసక్తి చూపాలన్నారు. హిందీ విభాగం హెచ్ఓడీ డాక్టర్ ఎస్. సూర్యవతి ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎస్.త్రినాథ్, డి.నూకరాజు, యు. అరుణకుమారి, కె. ఉమా, బి. చైతన్యదుర్గలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. కిరణ్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హెచ్‌బీ పరీక్షలు



విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కె.కోటపాడు: విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని చౌడువాడ పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ డి.ఎస్.ఎన్.రాజు తెలిపారు. సోమవారం గొండుపాలెం హైస్కూల్‌లో 83 మంది విద్యార్థులకు హెచ్‌బీ పరీక్షలు నిర్వహించారు. హెచ్‌బీ శాతం తక్కువ ఉన్న వారికి ఐరన్ మాత్రలు ఇచ్చారు. రక్తం వృద్ధి చెందేందుకు ఆకుకూరలతోపాటు పప్పు దినుసులతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి. శశికళ, ఎ.ఎన్.ఎం. కుమారి, ఆశా కార్యకర్త లక్ష్మి పాల్గొన్నారు.

ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలని నిరసన



విద్యార్థినులతో నిరసన తెలుపుతున్న ఐద్వా, ఎస్ఎఫ్ఐ నాయకులు

నర్సీపట్నం: రాంబల్లి మండలం గుండుపల్లిలో విద్యార్థిని దర్శిని హత్యతో పట్టణంలో ఎస్ఎఫ్ఐ, ఐద్వా నాయకులు బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు సోమవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రెసిడెంట్ గీతా కృష్ణ , ఐద్వా నాయకులు సూర్యప్రభ, గౌరీ మాట్లాడుతూ విద్యార్థినిని హత్య చేయటం దారుణమన్నారు. ప్రేమోన్మాది సురేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

మైనర్లు వాహనం నడిపితే కేసు



మాట్లాడుతున్న చోడవరం బార్ ఉపాధ్యక్షుడు ప్రసాదరావు

మాడుగుల: ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని చోడవరం బార్ ఉపాధ్యక్షుడు శ్రీనాథు ప్రసాదరావు తెలిపారు. మాడుగుల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడిపితే వారితోపాటు వాహన యజమానిపై కేసు నమోదు అవుతుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపి ప్రమాదానికి గురైతే ప్రభుత్వపరంగా ఎటువంటి నష్టపరిహారం రాదన్నారు. ప్రిన్సిపాల్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కూర్మావతారంలో జగన్నాథుడు



మాడుగుల రూరల్: రథయాత్రలో భాగంగా సోమవారం కూర్మావతారంలో జగన్నాథుడు దర్శనమిచ్చారు. సాయంత్రం స్వామివారు కొలువైన ఇంద్రద్యుమ్నం వద్ద ఏర్పాటు చేసిన హరి భజనలో భక్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్ చిరస్మరణీయుడు



మాకవరపాలెం: కొండలఅగ్రహారంలో కేక్ కట్ చేస్తున్న యర్రాపాత్రుడు, మండల నేతలు

- మాజీ డిప్యూటీ సీఎం బూడి, మాజీ ఎమ్మెల్యేలు ధర్మశ్రీ, గణేష్
- వాడవాడలా ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు
- కేక్ కట్ చేసి సంబరాలు
- పేదలకు దుస్తులు, రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ

దేవరాపల్లి: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పాలనతో పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. సోమవారం ఎం. అలమండలో మహానేత వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లె అనురాధతో కలిసి జయంతి కేక్ కట్ చేశారు. సర్పంచ్ దాడి జగన్‌కు తినిపించారు. ఈ సందర్భంగా జోహార్ వైఎస్సార్, జోహార్ వైఎస్సార్ అంటూ నినాదాలు చేశారు. జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రొంగలి నారాయణమ్మ, మండల యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు పాల్గొన్నారు. దేవరాపల్లిలో వరదపురెడ్డి సింహాచలంనాయుడు, వరదపురెడ్డి లలితానాయుడు, గండిపడాల అప్పలరాజు, కేవీ రమణ స్థానిక ఆస్పత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంచిపెట్టారు.

చోడవరం: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల కోసమే పుట్టిన మహానేత అని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కొనియాడారు. చోడవరం వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేసి ధర్మశ్రీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కొత్తూరు జంక్షన్ వద్ద, గాంధీ గ్రామం, గోవాడలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొత్తూరు జంక్షన్ వద్ద పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ మారిశెట్టి విజయశ్రీకాంత్, ఎంపీపీ గాడి కాసు అప్పారావు, ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, పట్టణాధ్యక్షుడు దేవరపల్లి సత్య, వైస్ ప్రెసిడెంట్ పుల్లేటి వెంకట్రావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నాగులాపల్లి రాంబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి పందిరి శ్రీనివాసరావు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్, రైల్వే బోర్డు మెంబరు బొడ్డు శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు. రావికమతం మండలం కొత్తకోటలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఎంపీపీ పైల రాజు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముక్కా మహాలక్ష్మినాయుడు, మండ అధ్యక్షుడు పందల దేవ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ సత్యదేవ, మండల మాజీ అధ్యక్షుడు కంచిపాటి జగ్గారావు పాల్గొన్నారు.

నర్సీపట్నం: మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కొనియాడారు. సోమవారం అబిద్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రికి తగిన తనయుడుగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా రంజక పాలన అందించారన్నారు. సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, డాక్టర్ లక్ష్మీకాంత్, మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, పార్టీ అధ్యక్షుడు ఏకాశివ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ గొలుసు నర్సింహమూర్తి, పార్టీ మహిళా అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, కౌన్సిలర్ సిరసపల్లి నాని, నాయకులు కర్రి శ్రీనువాసరావు, షేక్ ఉన్నీషా బేగం, కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, ఎండీ బాషా, పెట్ల అప్పలనాయుడు, కర్రి రాంగోపాల్, మర్రా నాగరాజు, బేతిరెడ్డి విజయ్, తమరాన శ్రీను పాల్గొన్నారు.

రోలుగుంట: గ్రామ గ్రామాన వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొవ్వూరులో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, కొమరవోలులో పార్టీ మండలాధ్యక్షుడు గొర్లె రామన్, జానకిరామపురంలో సర్పంచ్ లగుడు కృష్ణంనాయుడు, కూసర్లపూడిలో మడ్డు అప్పలనాయుడు, జేపీ అగ్రహారంలో చిటికెల పద్మ, జె.నాయుడుపాలెంలో బగుడు వెంకటరమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోలుగుంట పీహెచ్‌సీలో రోగులకు పాలు, పండ్లను కన్నడ హీరో, పార్టీ యువజన విభాగం నాయకుడు గొంది సిద్ధూ, సీనియర్ లీడర్ పోతల శ్రీను అందజేశారు.

మాకవరపాలెం: కొండలఅగ్రహారంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత రుత్తల యర్రాపాత్రుడు, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ భద్రాచలం, తదితరుల ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి, సర్పంచ్ గొంతిన చెల్లారత్నం, రామన్నపాలెంలో వైస్ ఎంపీపీ తుల్లు రాజారావు, సర్పంచ్ అయ్యప్ప, జి.కోడూరులో వైఎస్సార్ యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను నివాళులర్పించారు.

మాడుగుల/రూరల్: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు మరువలేమని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ అన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనువాసరావు ఆధ్వర్యంలో సోమవారం మాడుగులలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. మాజీ ఎంపీపీ వేమవరపు రామధర్మజ, జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ శానాపతి కొండలరావు, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, షేక్ ఉన్నీషా, కుక్కర మహేశ్వరి, తలారి అప్పారావు, శ్రీనాథు సూర్యకాంతం, సర్పంచ్‌లు గొల్లవిల్లి సంజీవరావు, ఎడ్ల కళావతి, కొశిరెడ్డి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కె.కోటపాడు: గ్రామగ్రామాన వైఎస్సార్ 75వ జయంతి నిర్వహించారు. కె.కోటపాడులో ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, చౌడువాడలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఆకుల సాయి ప్రసాద్, వారాడలో యువజన విభాగం మండల అధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేశారు.

గొలుగొండ: జోగుంపేటలో పార్టీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. కృష్ణదేవిపేట, కొంకసింగి, నాగాపురంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచ్‌లు యలమంచిలి రఘురాం, పందిరి సత్యంనాయుడుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏఎల్‌పురం మేజర్ పంచాయతీలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షురాలు, ఏఎల్‌పురం సర్పంచ్ లోచల సుజాత, చీడిగుమ్మల, పుత్తడిగైరంపేట, గొలుగొండ, చోద్యం గ్రామాల్లో సర్పంచ్‌లు పత్తి రమణ, కసిపల్లి బుజ్జి, లెక్కల అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ సుర్ల బాజ్జి, తదితరులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు.

బుచ్చెయ్యపేట: సంక్షేమ ప్రదాత వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఉమ్మడి జిల్లా జెడ్పీటీసీ ఫోరం అధ్యక్షుడు దొండా రాంబాబు తెలిపారు. బుచ్చెయ్యపేట, వడ్డాదిలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ మండలాధ్యక్షుడు కె. అచ్చింనాయుడు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చినబాబు, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సీరా అర్జునరావు, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు బీ వరలక్ష్మి, వైఎస్సార్ సేవా దళం మండల అధ్యక్షుడు శిరిగిరిశెట్టి నానాజీ పాల్గొన్నారు.

నాతవరం: గిరిజన పంచాయతీ సరుగుడులో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు ఘన నివాళులర్పించారు. నాతవరంలో పార్టీ మండల అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, ఎంపీపీ లక్ష్మణమూర్తి, వైస్ ఎంపీపీ పైల సునీల్, సర్పంచ్ గొలగాని రాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపీటీసీ చెక్కా ప్రభావతి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కామిరెడ్డి లక్ష్మి, వ్యవసాయ సలహా మండల మాజీ చైర్మన్ శెట్టి నూకరాజు, పామాయిల్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు పైల పోతురాజు, ఎంపీటీసీ సభ్యులు తమరాన సత్యనారాయణ, ఇనపసప్పల పుష్ప, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు గొర్లె వరహాలబాబు, అచ్చేర్ల వరహాలబాబు పాల్గొన్నారు.

చీడికాడ: మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చీడికాడలో ఎంపీపీ కురచా జయమ్మ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, యువజన విభాగం అధ్యక్షుడు స్వామినాయుడు, తురువోలులో పి.టి.బాబు, వరాహాపురంలో వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతికొండబాబు, ఖండివరంలో సీడీసీ చైర్మన్ సుంకర శ్రీనువాసరావు వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, పార్టీ నేతలు పాల్గొన్నారు.



కె.కోటపాడు: వారాడలో నివాళులర్పిస్తున్న యువజన విభాగం మండలాధ్యక్షుడు వెంకటరావు



దేవరాపల్లిలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేస్తున్న డాక్టరు సింహాచలంనాయుడు, రమణ



దేవరాపల్లి: ఎ. కొత్తపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైస్ సర్పంచ్ బుల్లిలక్ష్మి



కె.కోటపాడు: గుల్లేపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ దేముళ్లు



గొలుగొండ: జోగుంపేటలో విగ్రహానికి నివాళులర్పిస్తున్న మండలాధ్యక్షుడు సత్యనారాయణ



గొలుగొండ: ఏఎల్‌పురంలో నివాళులర్పిస్తున్న దృశ్యం



బుచ్చెయ్యపేటలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు



కె.కోటపాడు: ఎ.కోడూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీటీసీ శంకరరావు



బుచ్చెయ్యపేట: దిబ్బిడిలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, రైతులు



నాతవరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ అప్పలనర్స



నాతవరం: సరుగుడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసిన ఎంపీపీ లక్ష్మణమూర్తి, గిరిజనులు



కె.కోటపాడు: వి.సంతపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల చేస్తున్న దేముడునాయుడు



రావికమతంలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చీడికాడలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పార్టీ నేతలు



దేవరాపల్లి: బోయిలకింతాడలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బాబూరావు



రోలుగుంట: కొవ్వూరులో వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఎంపీపీ శ్రీనివాసరావు



బుచ్చెయ్యపేట: వడ్డాదిలో వైఎస్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేస్తున్న నాయకులు



నాతవరం: కేక్ కట్ చేసి సంబరాలు చేస్తున్న మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, పార్టీ శ్రేణులు



మాకవరపాలెం: రాయన్నపాలెంలో నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ రాజారావు, తదితరులు



కె.కోటపాడు: సింగన్నదొరపాలెంలో పూలమాల వేస్తున్న వెంకటరమణ



రోలుగుంట: కొమరవోలులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మండలాధ్యక్షుడు రామన్



రోలుగుంట పీహెచ్‌సీలో రోగులకు పాలు, రొట్టెలు అందిస్తున్న కన్నడ హీరో సిద్ధూ, శ్రీను



మాకవరపాలెం: తామరంలో పూలమాలలు వేస్తున్న హరిబాబు, వైస్ ఎంపీపీ లక్ష్మి



మాడుగుల రూరల్: కె.జె.పురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



మాడుగుల రూరల్: ముకుందపురంలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో నాయకులు



మాకవరపాలెం: జి.కోడూరులో నివాళులర్పిస్తున్న యూత్ అధ్యక్షుడు శ్రీను, తదితరులు



మాడుగుల: సత్యవరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



మాడుగుల: కింతలి వల్లాపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మాడుగులలో ఎంపీపీ రాజారామ్‌కు కేక్ తినిపిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ



కె.కోటపాడు: చౌడువాడలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రధాన కార్యదర్శి శివాజీరాజు

పంతాలు, పట్టింపులకు పోయి నష్టపోవద్దు

నాతవరం: ప్రతి చిన్న విషయానికి పంతాలు, పట్టింపులకు పోయి స్టేషన్లు, కోర్టులకు వెళ్లి విలువైన సమయాన్ని వృథా చేసుకోవడంతోపాటు ఆర్థికంగా నష్టపోవద్దని తహసీల్దార్ ఎన్.రమేష్‌కుమార్ సూచించారు. సోమవారం తన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన అర్జీలు స్వీకరించారు. వై.బి.అగ్రహారం పంచాయతీ శివారు మాసయ్యపేటలో రైతు అక్రమంగా గడ్డి వాము వేశాడని ఫిర్యాదు అందింది. దాన్ని మంగళవారం సాయంత్రం లోపు ఖాళీ చేయాలని ఆదేశించారు. తర్వాత గిరిజన గ్రామాల్లో రెవెన్యూ సమస్యలపై ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం తహసీల్దార్ తన సిబ్బందితో పలు అంశాలపై చర్చించారు. డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్, మండల సర్వేయరు బాలరెడ్డి పాల్గొన్నారు.



స్థల విషయంపై ఇరువురికి సూచనలు చేస్తున్న తహసీల్దార్ రమేష్‌కుమార్

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో 20 అర్జీలు



అర్జీదారుల నుంచి ఫిర్యాదుల స్వీకరిస్తున్న ఏవో రాజ్యలక్ష్మి, తహసీల్దార్ శ్రీరాములు

నర్సీపట్నం: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో 20 అర్జీలు వచ్చాయి. మున్సిపాలిటీ శారదానగర్‌లో డ్రైనేజీ మురుగునీరు బొంబాయి టైలర్ వీధిలోకి వస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విశ్రాంత తహసీల్దార్ కనకారావు ఫిర్యాదు చేశారు. బండి బాట ఆక్రమించారని నాతవరం మండలం మర్రిపాలెంకు చెందిన రైతులు ఫిర్యాదు చేశారు. తన వాటాకు కేటాయించిన భూమిలోకి వెళ్లకుండా రెండో కుమారుడు భార్య అడ్డుకుంటుందని రావికమతం మండలం కొత్తపట్నానికి చెందిన ఇటంశెట్టి ముత్యాలమ్మ అర్జీ పెట్టుకుంది. వీటితోపాటు పలు సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. వీటిని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కార్యాలయ ఏవో రాజ్యలక్ష్మి అర్జీదారులకు హామీ ఇచ్చారు. పరిష్కార వ్యవస్థలో తహసీల్దార్ శ్రీరాములు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.